Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 33] AMARAVATI, FRIDAY, 26th JULY, 2019.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 26th July, 2019.

## L. A. BILL No. 33 of 2019

**A BILL TO BRING TRANSPARENCY IN THE INFRASTRUCTURE BIDDING PROCESS IN THE STATE THROUGH JUDICIAL PREVIEW THEREBY TO ENSURE OPTIMUM UTILIZATION OF PUBLIC RESOURCES AND FOR MATTERS CONNECTED THEREWITH AND INCIDENTAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of Republic of India, as follows:

## CHAPTER-I
## PRELIMINARY

1. (1) This Act may be called the Andhra Pradesh Infrastructure (Transparency through Judicial Preview) Act 2019. *Short title, Extent, commencement and Application.*

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the Government may, by notification, appoint.

(4) It shall apply to all Infrastructure Projects implemented in the Sectors enumerated in Schedule Appended to the Act and to such other sectors as may be notified by the Government under the Act from time to time.

Definitions.

**2.** In this Act, unless the context otherwise requires, -

(1) "Act" means the Andhra Pradesh Infrastructure (Transparency through Judicial Preview) Act 2019;

2) "Bidder" means any entity including any Bidding Consortium, who has submitted a proposal to undertake an Infrastructure Project under Government Departments, AP Public undertakings, Joint Ventures (JV), Special Purpose Vehicles (SPV) of Government of AP and Public Private Partnership;

(3) "Bidding Consortium" means if the proposal for the Project is made jointly by more than one entity, then such group of entities shall be referred to as a Bidding Consortium;

(4) "Company" means any entity incorporated by memorandum of association under the Companies Act, 1956 (Central Act I of 1956) or incorporated under any other statute or deemed to be incorporated under the laws of India or the laws of any other country of the world;

(5) "Construction" means any ' construction, reconstruction, rehabilitation, improvement, expansion, addition, alteration and related works and activities including supply of any equipment, materials, labour and services related to build or rehabilitate any Infrastructure Project comprising of physical structures or systems or commodities or for utilization of resources or provision of services;

(6) "Developer" means any Private Sector Participant who has entered into a contract for the Infrastructure Project with the Government or Government Agency or Local Authority through Public Private Partnership method;

(7) "Government" means the Government of Andhra Pradesh;

(8) "Government Agency" means any department of the Government or any corporation, Agency, Society, Trust or body owned or controlled by the Government by reason of the Government holding not less than 51% of paid-up share capital in such corporation or body;

(9) "Government Company" means any company in which not less than fifty-one per cent of the paid-up share capital is held by the Andhra Pradesh Government, or partly by the Andhra Pradesh Government and includes a company which is a subsidiary of a Government company as defined;

(10) "Hon'ble Judge" means person who is or has been Hon'ble Judge of the High Court;

(11) "Infrastructure" means public works relating to infrastructure for utilizing the natural resources and providing services by either public works of physical structure or systems for facilities or commodities or utilization of resources or provision of services through any method viz, engineering procurement construction method, or rate contract procurement;

(12) "Infrastructure Project" means any Project requiring a Investment of value Rupees 100 Crore and above as may be prescribed by the Government from time to time undertaken by Andhra Pradesh Government, Andhra Pradesh Public Undertakings, Joint Ventures (JV), Special Purpose Vehicle (SPV) of the Government of Andhra Pradesh and Public Private Partnership (PPP).

(13) "Investment" means preliminary and pre-operative expenses, capital expenditure, lease on land and equipment, interest during construction, administrative expenses, all operating and maintenance expenses including expenses incurred on recovery of User Levies;

(14) "Judicial preview" means a Preview mechanism constituted under Section 3 of this Act, by a person who has been or is a Hon'ble Judge of the High Court;

(15) "Lead Consortium Member" means in case of a Bidding consortium, that consortium member vested with the prime responsibility of developing a Project, holding not less than 26% equity stake in the Bidding Consortium and also holding the highest equity stake amongst all other consortium members;

(16) "Local Authority" means any Municipal Corporation or Municipal Council or any Panchayat or any other statutory body formed, elected or appointed for local self-Government;

(17) "Local Laws" means laws other than central laws and applicable to the State;

(18) "Notification" means a notification published in the Andhra Pradesh Gazette and the word "notified" shall be construed accordingly;

(19) "Person" shall include any company or association or body of individuals, whether incorporated or not;

(20) "Prioritised Project" means any Project, which is notified by the Government as a prioritised project under the Act;

(21) "Prescribed" means Prescribed by rules or Regulations made under this Act;

(22) "Public Private Partnership" means Investment by Private Sector Participant in an Infrastructure Project of the Government Agency or the Local Authority in the State;

(23) "Regulations" means regulations made under this Act;

(24) "Responsive Bid" means a bid from an eligible Bidder which complies with all the requirements prescribed by the tender documents or other documents as the case may be;

(25) "Schedule" means a Schedule appended to the Act.

(26) "Sectors" means sectors as notified under Schedule of the Act and as may be notified from time to time by the Government;

(27 ) "State" means the State of Andhra Pradesh;

(28) "State Support" means grant by the State of any administrative support, asset based support, foregoing revenue benefits support, undertaking contingent liabilities by providing guarantees or financial support to the Developer in Public Private Partnership projects;

(29) "Unsolicited or Suo-Motu Proposal" means a proposal in respect of a Project not already initiated by the Government or Government Agency or Local Authority and which proposal is submitted by any Private Sector Participant to the Government Agency or Local Authority in respect of any Infrastructure in the State supported by project specifications, technical, commercial and financial viability and prima facie evidence of the financial and technical ability of such Private Sector Participant to undertake such Project with full details of composition of the Private Sector Participant and his financial and business background;

(30 ) "User Levies" means the right or authority granted to the Developer by the Government Agency or the Local Authority to recover Investment and fair return on Investment and includes toll, fee, charge or benefit by any name.

## CHAPTER-II

## CONSTITUTION OF JUDICIAL PREVIEW

3. The Government may, by notification shall,- Constitution of Judicial Preview.

(i) Provide for undertaking Judicial preview, prior to inviting tenders, by a person who is or has been Hon'ble Judge of High Court, for all infrastructure projects including Public Private Partnership (PPP) projects of the value of Rupees 100 Crore and above to ensure conformity in procedure, rules and guidelines prescribed by State and Central Governments from time to time.

(ii) Provide the Terms of Reference for the Judicial Preview and also specify the guidelines, rules as applicable from time to time, in the conduct of such preview.

4. (1) The Government shall provide necessary staff to the Hon'ble Judge as required to discharge his functions. The terms and conditions of engagement of the Hon'ble Judge shall be as prescribed from time to time. Terms of engagement of Hon'ble members and staff.

(2) The Government may provide relevant experts to the Hon'ble Judge as per empanelled list and the Honorarium and allowances of such experts, shall be as prescribed from time to time.

(3) In case the Hon'ble Judge desires the assistance of persons of eminence, they may be engaged on case to case basis.

Functions of Judicial Preview Committee.

5. (1) The Government Agency or the Local Authority shall place before the Hon'ble Judge, all the tender related documents with regard to the Infrastructure projects of value of Rupees 100 crores and above.

(2) The Hon'ble Judge may, suggest suitable modifications essential to achieve the object of transparency, to secure competition and equal opportunity.

(3) For the purpose of identification of an infrastructure project of value Rupees 100 crore and above; any part so segregated or divided or tendered separately which form part of the original work shall deemed to be an integral part of such infrastructure project, necessitating preview.

## CHAPTER-III

## TECHNICAL OR OTHER COMMITTEES

Technical or other committees.

6. The Government may, from time to time constitute such committees or Technical committees consisting of such members for performing such of its functions as may be provided for under regulations, if required for assistance to the Hon^ble Judge.

## CHAPTER-IV

## RECOMMENDATIONS

Recommendations by the Hon'ble Judge.

7. (1) The Hon'ble Judge shall place the tender related documents referred to for Judicial Preview by the concerned Government Agency or the Local Authority, in public domain for a week and invite suggestions.

(2) Within 8 days of such publication, the tender document (s) shall be previewed. After due discussion with the Government/Local Body and due examination, the Hon'ble Judge may suggest such modifications as may be required, which will be binding on the Government.

## CHAPTER-V

## MISCELLANEOUS

8. The Judicial Preview shall be done in exercise of powers and functions under the Act as prescribed in the rules notified from time to time by the Government for efficient administration and effective implementation of the Act. Control By Government

9. (1) No suit, claim or other legal proceedings shall lie against the Government or the staff or representatives of the Government in respect of anything which is in good faith done or intended to be done under the Act or any Rules or Regulations or orders made thereunder. Protection of Action Taken In Good Faith.

(2) It shall be open to Hon'ble Judge to devise an appropriate procedure or mechanism to deal with scurrilous or malicious attempts to obstruct the process of preview, and thereafter.

10. The Hon'ble Judge, Officer, person(s) employed for the judicial preview, provided for carrying out the objectives and purposes of this Act shall be deemed to be public servants within the meaning of Section 21 of the Indian Penal Code, 1860. Members and Staff Of Judicial Preview to be Public Servants.

Central Act 45 Of 1860.

11. (1) If any difficulty arises in giving effect to the provisions of this Act or the rules, regulations, scheme or orders made hereunder, the State Government within two years from the date of enactment of this Act, may by notification in the Official Gazette, make such provision, not inconsistent with the provisions of this Act, as may be necessary or expedient for removing the difficulty. Power to Remove Difficulties

(2) All orders made under Sub-section (1) shall, as soon as may be after they are made, be placed on the table of the Legislature of the State and shall be subject to such modification by way of amendments as the Legislature of the State may make either in the same session or in the next session.

Delegation of Powers.

**12.** The Government may, by notification, direct that any power exercisable by the Government under the Act shall be exercisable by an officer of the Government, subject to such terms as may be specified in such notification.

Act to Override Other State Laws.

**13.**(1) If any provision contained in this State Act is repugnant to any provision contained in the Central Act, the provision contained in the Central Act shall prevail and the provision contained in this State Act shall to that extent of repugnancy, be void.

(2) The provisions of this Act are not derogatory to other enactments in force in State of Andhra Pradesh, but are supplementary to such enactments. If any provision of this Act is repugnant to the provisions of any State enactments, the provision of this Act will prevail.

(3) From the date of commencement of this Act, the Government/Local Authority shall furnish the tender documents as specified for Judicial Preview. They shall also prepare and provide a list of experts required for the purpose (s) of Judicial Preview, from time to time.

(4) The Government/Local Authority, shall assist the Judicial Preview in placing the documents in public domain and shall provide assistance to the Hon'ble Judge for quick and transparent disposal as envisaged in the Act.

(5) The entire exercise for each tender shall be completed within 15 days.

Power to make regulations.

**14.** The Government may make regulations consistent with the provisions of this Act to carry out the purposes of this Act.

Schedule amendment.

**15.** (1) The Government may, by notification, alter, add to or cancel any entries of the Schedule.

(2) Where a notification has been issued under sub-section(l) there shall, unless the notification is in the meantime rescinded, be introduced in the Legislative Assembly, as soon as may be, but in any case during the next session of the Legislative Assembly following the date of the issue of the notification, a Bill on behalf of the Government, to give effect to the alteration, addition or cancellation, as the case may be, of the Schedule specified in

the notification, and the notification shall cease to have effect when such Bill becomes law, whether with or without modifications, but without prejudice to the validity of anything previously done thereunder:

Provided that if the notification under sub-section (1) is issued when the Legislative Assembly is in session, such a Bill shall be introduced in the Legislative Assembly during that session:

Provided further that where for any reason a Bill as aforesaid does not become law within six months from the date of its introduction in the Legislative Assembly, the notification shall cease to have effect on the expiration of the said period of six months.

Power to Make Rules

**16.** (1) The Government may by notification make Rules for carrying out all or any of the purposes of this Act.

(2) Every rule made under this Act shall be, immediately after it is made be laid before the Legislative Assembly of the State if it is in session, and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions, and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislative Assembly agrees in making any modifications in the rule or in the annulment of the rule, the rule shall from the date on which the modification or the annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under the rule.

## SCHEDULE

**(see section 2 (26))**

## SECTORS

**Sectors enumerated below including PPP Projects**

1. Roads (State Highways, Major Districts Roads, Other District Roads & Village Roads), Bridges and Bypasses
2. Health
3. Land reclamation
4. Canals, Dams, Tanks, Reservoirs
5. Water supply, treatment and distribution
6. Waste management
7. Sewerage, drainage
8. Public Markets
9. Trade Fair, Convention, Exhibition and Cultural Centers
10. Public Buildings
11. Inland water transport
12. Gas and Gas works
13. Sports and recreation infrastructure, public gardens and parks
14. Real Estate
15. "e-Governance Projects, IT Infrastructure
16. Urban Development through Joint development agreement and Joint Venture with Private Sector companies, consortium of companies"
17. "Telecommunication and Broadband Internet Services including provision of Fiber Grid, WiFi Services etc.,
18. Power-Generation, Transmission and Distribution including renewable (Solar & Wind) energy projects
19. Other Highways Projects including housing or other activities being an integral Part of the Highway Project

20. Transport Terminus and depots

21. Railway system including Urban transit Projects

22. Ports, Inland Ports

23. Airports including but not limited to logistic hubs and Free Trade Zones

24. Urban Development Projects including Smart City Projects

25. Educational Institutions".

## STATEMENT OF OBJECTS AND REASONS

The state government of Andhra Pradesh endeavors to fast track infrastructure development with transparency as the paramount objective. The state government is determined to create world class infrastructure in an efficient manner while following the principles of equal opportunity, cost and quality consciousness. This would ensure optimum utilization of public resources in public interest, use of efficient methodologies such as reverse tendering.

The Andhra Pradesh Infrastructure Development Enabling Act,2001(Act No.36 of 2001) enacted in the year 2001 and as amended from time to time, was confined to Public Private Partnership Projects (PPP) only. There is thus a need to bring in transparency in the processes to be followed.

In order to fulfill the said objectives, the state government is committed to bring a comprehensive legislation for oversight of the entire infrastructure projects, more particularly projects exceeding Rs.100 Crores to begin with under a preview by a Hon'ble judge of the High Court, by constituting suitable mechanisms may be necessitated, with the evolving needs and requirements for accelerated infrastructure development.

Accordingly, it has been decided to undertake a legislation for constitution of mechanism to "Judicial Preview".

This Bill seeks to achieve the above objects.

**Y. S. JAGAN MOHAN REDDY,**
Chief Minister.

## FINANCIAL MEMORANDUM

The State Government of Andhra Pradesh endeavours to fast track infrastructure development with transparency as the paramount objective. The state government is determined to create world class infrastructure in an efficient manner while following the principles of equal opportunity, cost and quality consciousness. This would ensure optimum utilization of public resources in public interest, use of efficient methodologies such as reverse tendering.

In order to fulfil the said objectives, the state government is committed to bring a comprehensive legislation for oversight of the entire infrastructure projects, more particularly projects exceeding Rs.100 Crores to begin with under a preview by a Hon'ble judge of the High Court, by constituting suitable mechanisms may be necessitated, with the evolving needs and requirements for accelerated infrastructure development.

Government may provide necessary staff to the Hon'ble Judge as required to discharge his functions. The terms and conditions of service of such Judicial Preview shall be as may be prescribed in the rules.

Government may also provide relevant experts to the Hon'ble Judge as per empaneled list and the Honorarium and allowances shall be paid as specified by the Government.In case the Hon'ble Judge so desires persons of eminence may be engaged to assist the Hon'ble Judge on case to case basis.

The probable recurring and non-recurring expenditure due to formation of Judicial Review Committee are arrived at and the same are as below.

Non-Recurring expenditure - Rs.5.00 Crores

Recurring expenditure - Rs.3.00 Crores

**Y. S. JAGAN MOHAN REDDY,**

Chief Minister.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(3),2(16),2(27),3,4,5,9,10,15 and 16 of the Bill authorize the Government to issue notifications and to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of this Act. The notifications so issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of Legislature of the State and will be subject to any modification made by the Legislature.

The above provisions of the Bill regarding Delegated Legislation are thus of a normal type and are mainly intended to cover matters of procedure.

**Y. S. JAGAN MOHAN REDDY,**

Chief Minister.

# MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Infrastructure (Transparency through Judicial Preview) Bill, 2019, after its passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Y. S. JAGAN MOHAN REDDY,**
Chief Minister.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/C).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, జూలై 26వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 33వ శాసనసభ బిల్లు

**న్యాయపరమైన ముందు-సమీక్ష ద్వారా రాష్ట్రములో మౌలిక సదుపాయముల వేలంపాట ప్రక్రియలో పారదర్శకతను తీసుకువచ్చుటకు దాని ద్వారా ప్రభుత్వ వనరులను అనుకూలమైన విధముగా వినియోగించుకొనేటట్లు చూడడానికి మరియు అందుకు సంబంధించిన లేదా ఆనుషంగికమైన విషయముల కొరకు నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:

### అధ్యాయము - 1

### ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ, ప్రారంభము మరియు వర్తింపు.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల (న్యాయపరమైన ముందు-సమీక్ష ద్వారా పారదర్శకత) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి విస్తరించును.

(3) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

(4) ఇది చట్టమునకు అనుబంధముగా చేర్చిన అనుసూచిలో పేర్కొనిన రంగములలో అమలుపరచిన మౌలిక సదుపాయ ప్రాజెక్టులన్నింటికి మరియు ఈ చట్టము క్రింద ప్రభుత్వముచే ఆయా సమయములందు అధిసూచించబడునట్టి ఇతర రంగములకు వర్తించును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,-

(1) "చట్టము" అనగా ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల (న్యాయపరమైన ముందు-సమీక్ష ద్వారా పారదర్శకత) చట్టము, 2019 అని అర్థము;

(2) "బిడ్డరు" అనగా ప్రభుత్వ శాఖలు, ఆంధ్రప్రదేశ్ పబ్లికు సంస్థలు, జాయింటు వెంచర్లు, (జెవి), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యొక్క ప్రత్యేక ప్రయోజన వాహనాలు (ఎస్‌పివి) మరియు పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యములో మౌలిక సదుపాయముల ప్రాజెక్టును చేపట్టుటకై ప్రతిపాదనను సమర్పించిన ఏదేని బిడ్డింగ్ కన్సోర్టియంతో సహా ఎవరేని వ్యక్తి లేక ఏదైన సంస్థ అని అర్థము;

(3) "బిడ్డింగ్ కన్సోర్టియమ్" అనగా ప్రాజెక్టు కొరకు ఒకటికంటే ఎక్కువ సంస్థలు కలిసి సంయుక్తముగా ప్రతిపాదన చేసినచో అట్టి సంస్థల సమూహమును బిడ్డింగ్ కన్సోర్టియమ్‌గా పేర్కొనవలెనని అర్థము;

(4) "కంపెనీ" అనగా కంపెనీల చట్టము, 1956 (1956లోని 1వ కేంద్ర చట్టము) క్రింద మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషను ద్వారా నిగమిత మొనర్చబడిన లేక ఏదేని ఇతర పరినియమము క్రింద నిగమితమొనర్చబడిన లేక భారతదేశపు శాసనముల క్రింద లేక ప్రపంచంలోని ఏదేని ఇతర దేశము యొక్క శాసనముల క్రింద నిగమితమొనర్చబడినట్లుగా భావించబడు ఏదేని సంస్థ అని అర్థము;

(5) "నిర్మాణము" అనగా భౌతిక కట్టడములు లేక సిస్టమ్‌లు లేక సరుకులు లేక వనరుల వినియోగము లేక సేవల ఏర్పాటుతో కూడిన ఏదేని నిర్మాణము లేక పునరావాసములకు సంబంధించిన మౌలిక సదుపాయముల ప్రాజెక్టుకు ఏవేని పరికరములు, సామాగ్రి, ఎవరేని శ్రామికుల మరియు సేవల సరఫరాతో సహా ఏదేని నిర్మాణము, పునర్ నిర్మాణము, పునరావాసము, మెరుగుపరచుట, విస్తరణ, చేర్పు, మార్పు, సంబంధిత పనులు మరియు కార్యకలాపములు అని అర్థము;

(6) "అభివృద్ధిదారు" అనగా పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య పద్ధతి ద్వారా మౌలిక సదుపాయముల ప్రాజెక్టు కొరకు ప్రభుత్వముతో లేక ప్రభుత్వ ఏజెన్సీతో లేక స్థానిక ప్రాధికారితో కాంట్రాక్టు కుదుర్చుకొనిన ఎవరేని ప్రైవేటురంగ భాగస్వామి అని అర్థము;

(7) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అని అర్థము;

(8) "ప్రభుత్వ ఏజెన్సీ" అనగా ఏదేని ప్రభుత్వ శాఖ లేక 51 శాతమునకు తక్కువకాకుండ చెల్లించబడిన వాటా మూలధనం అట్టి కార్పొరేషను లేక నికాయములో ప్రభుత్వము కలిగి ఉన్నదను కారణముచే ప్రభుత్వము స్వామ్యము లేక నియంత్రణ కలిగియున్న ఏదేని కార్పొరేషను ఏజెన్సీ, సొసైటీ, ట్రస్టు లేక నికాయము అని అర్థము;

(9) "ప్రభుత్వ కంపెనీ" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే లేక భాగతః ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే యాభై ఒకటి శాతమునకు తక్కువ కాకుండ చెల్లించబడిన వాటా మూలధనం కలిగియున్నట్టి ఏదేని కంపెనీ అని అర్థము మరియు ఇందులో ప్రభుత్వ కంపెనీకి అనుబంధ కంపెనీగా నిర్వచించబడినట్టి కంపెనీ చేరియుండును;

(10) "గౌరవ న్యాయమూర్తి" అనగా ఉన్నత న్యాయస్థానము యొక్క గౌరవ న్యాయమూర్తి లేదా ఉన్నత న్యాయస్థానములో గౌరవ న్యాయమూర్తిగా ఉండి ఉన్నట్టి వ్యక్తి అని అర్థము;

(11) "మౌలిక సదుపాయములు" అనగా సహజ వనరుల వినియోగమునకై మౌలిక సదుపాయములకు సంబంధించిన పబ్లికు పనులు, మరియు భౌతికముగా కట్టడములవంటి ప్రజాపనుల ద్వారా లేక సౌకర్యముల కొరకు, సరుకుల కొరకు లేక వనరుల వినియోగము కొరకు సిస్టమ్‌ల ద్వారా సేవలను సమకూర్చుట లేక సేవల ఏర్పాటు అని అర్థము;

(12) "మౌలిక సదుపాయముల ప్రాజెక్టు" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధీన సంస్థలు, జాయింటు వెంచర్లు (జెవి), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యము (పిపిపి)నకు చెందిన ప్రత్యేక ప్రయోజక వాహకముల (ఎస్‌పివి)చే చేపట్టబడి, 100 కోట్ల రూపాయల మరియు ప్రభుత్వముచే ఆయా సమయములందు విహితపరచబడునట్టి అంతకు పైన పెట్టుబడి విలువ అవసరమయ్యే ఏదేని ప్రాజెక్టు అని అర్థము.

(13) "పెట్టుబడి" అనగా ప్రాథమిక, కార్యవర్తనకు ముందు వ్యయములు, మూలధన వ్యయము, భూమి మరియు పరికరములపై లీజు, నిర్మాణకాలిక వడ్డీ, పరిపాలనపరమైన వ్యయాలు, వాడకందారులపై విధింపులను రాబట్టుకొనుటకు అయిన వ్యయములతో సహా కార్యవర్తన మరియు నిర్వహణ వ్యయములన్నియు అని అర్థము;

(14) "న్యాయపరమైన ముందు-సమీక్ష" అనగా ఉన్నత న్యాయస్థానము యొక్క గౌరవ న్యాయమూర్తి లేదా ఉన్నత న్యాయస్థానములో గౌరవ న్యాయమూర్తిగా ఉండిఉన్నట్టి వ్యక్తిచే ఈ చట్టములోని 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన న్యాయపరమైన ముందు-సమీక్ష అని అర్థము;

(15) "ప్రధాన కన్సోర్టియమ్ సభ్యుడు" అనగా, బిడ్డింగ్ కన్సోర్టియమ్ విషయములో ప్రాజెక్టును అభివృద్ధిచేయు ప్రధాన బాధ్యతతో, బిడ్డింగ్ కన్సోర్టియమ్‌లో 26 శాతమునకు తక్కువకాకుండ వాటా మూలధనము కలిగి కన్సోర్టియమ్ సభ్యులలోని సభ్యులందరికంటె కూడా అత్యధిక ఈక్విటీ వాటా కలిగియుండే కన్సోర్టియమ్ సభ్యుడు అని అర్థము;

(16) "స్థానిక ప్రాధికార సంస్థ" అనగా, పురపాలక కార్పొరేషను లేక పురపాలక కౌన్సిలు లేక ఏదేని పంచాయితీ లేక స్థానిక స్వపరిపాలన కొరకు ఏర్పాటైన, ఎన్నికైన లేక నియమించబడిన ఏదేని ఇతర శాసనిక నికాయము అని అర్థము;

(17) "స్థానిక శాసనములు" అనగా, కేంద్ర శాసనములు కానట్టి మరియు రాష్ట్రమునకు వర్తించదగు శాసనములు అని అర్థము;

(18) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచిత" అను పదమును తదనుసారముగా అన్వయించుకొన వలెను;

(19) "వ్యక్తి" అను పదమునందు ఏదేని కంపెనీ లేక అసోసియేషను లేక నిగమితమొనర్చబడినను కాకున్నను వ్యక్తుల నికాయము చేరియుండును;

(20) "ప్రాధాన్యత గల ప్రాజెక్టు" అనగా ఈ చట్టము క్రింద మౌలిక సదుపాయముల సంస్థచే ప్రాధాన్యతగల ప్రాజెక్టుగా అధిసూచించబడిన ఏదేని ప్రాజెక్టు అని అర్థము;

(21) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమములు లేక వినియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(22) "పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యము" అనగా రాష్ట్రములోని ప్రభుత్వ ఏజెన్సీ లేక స్థానిక ప్రాధికార సంస్థ యొక్క మౌలిక సదుపాయముల ప్రాజెక్టులో ప్రైవేటురంగ భాగస్వామి పెట్టుబడి పెట్టుట అని అర్థము;

(23) "వినియమములు" అనగా ఈ చట్టముక్రింద చేయబడిన వినియమములు అని అర్థము;

(24) "స్పందించిన బిడ్డు" అనగా టెండరు దస్తావేజుల ద్వారా లేక సందర్భానుసారముగా ఇతర దస్తావేజులచే విహితపరచబడిన అన్ని ఆపేక్షితములను పాటించినట్టి అర్హుడైన బిడ్డరు నుండి అందిన బిడ్డు అని అర్థము;

(25) "అనుసూచి" అనగా ఈ చట్టముచే అనుబంధించబడిన అనుసూచి అని అర్థము;

(26) "సెక్టారులు" అనగా ఈ చట్టము యొక్క అనుసూచి క్రింద అధిసూచింపబడిన మరియు ప్రభుత్వముచే ఆయా సమయములందు అధిసూచించబడు సెక్టారులు అని అర్థము;

(27) "రాష్ట్రము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అని అర్థము;

(28) "రాష్ట్ర మద్దతు" అనగా పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిదారుకు పరిపాలక మద్దతును, ఆస్తి ఆధారిత మద్దతును, రెవిన్యూ ప్రయోజనాలను వదులుకొనుట ద్వారా మద్దతు మంజూరు చేయు హామీలను లేక ఆర్థిక మద్దతును సమకూర్చుట ద్వారా కంటింజెంటు బాధ్యతలను చేపట్టుట అని అర్థము;

(29) "కోరబడకుండా లేక తమంతతాముగా చేయు ప్రతిపాదన" అనగా ప్రభుత్వము లేదా ప్రభుత్వ ఏజెన్సీ లేదా స్థానిక ప్రాధికార సంస్థ ద్వారా ఇంతకుముందు ప్రారంభింపబడనట్టి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదన అని అర్థము. మరియు అట్టి ప్రతిపాదన రాష్ట్రములోని ఏదేని మౌలిక సదుపాయముల ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వ ఏజెన్సీ లేక స్థానిక ప్రాధికార సంస్థకు, ఎవరేని ప్రైవేటురంగ భాగస్వామి ద్వారా సమర్పించబడినటువంటి ప్రతిపాదన అయివుండి, ప్రాజెక్టు వివరణలు, సాంకేతిక, వాణిజ్య మరియు ఆర్థిక సామర్థ్యము మరియు ప్రైవేటురంగ భాగస్వామ్య ఏర్పాటు మరియు దాని ఆర్థిక మరియు వ్యాపార పూర్వరంగం యొక్క పూర్తి వివరములతో అట్టి ప్రతిపాదన రాష్ట్రములోని ఏదేని మౌలిక సదుపాయముల ప్రాజెక్టుకు సంబంధించి, ప్రభుత్వ ఏజెన్సీ లేక స్థానిక ప్రాధికార సంస్థకు, ఎవరేని ప్రైవేటురంగ భాగస్వామి ద్వారా సమర్పించబడినటువంటి ప్రతిపాదన అయి ఉండి, ప్రాజెక్టు వివరణలు, సాంకేతిక, వాణిజ్యము మరియు ఆర్థిక సామర్థ్యము మరియు ప్రైవేటురంగ భాగస్వామ్య ఏర్పాటు మరియు దాని ఆర్థిక మరియు వ్యాపార పూర్వరంగం యొక్క పూర్తి వివరములతో అట్టి ప్రాజెక్టును చేపట్టుటకు, అట్టి ప్రైవేటురంగ భాగస్వామి యొక్క ఆర్థిక మరియు సాంకేతిక సామర్థ్యపు ప్రథమ దృష్ట్యా నమ్మదగు సాక్ష్యముల ఆధారములతో సమర్పించబడవలెను;

(30) "వాడకపు విధింపులు" అనగా పెట్టుబడిని మరియు పెట్టుబడిపై సముచిత ప్రతిఫలమును తిరిగి రాబట్టుకొనుటకై ప్రభుత్వ ఏజెన్సీ లేదా స్థానిక ప్రాధికార సంస్థచే అభివృద్ధిదారుకు మంజూరు చేయబడిన హక్కు లేక ప్రాధికారము అని అర్థము. ఇందు సుంకము (టోలు), ఫీజు, ఛార్జీ లేక ఏ పేరుతోనైనను పొందే లాభము చేరియుండును.

## అధ్యాయము - 2

## న్యాయపరమైన ముందు-సమీక్ష ఏర్పాటు

న్యాయపరమైన ముందు-సమీక్ష ఏర్పాటు.

3. ప్రభుత్వము అధిసూచన ద్వారా,-

(i) రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వములచే ఆయా సమయములలో విహితపరచిన కార్యవిధానము, నియమములు మరియు మార్గదర్శకములలో అనుకూలత ఉండేటట్లు చూడడానికై 100 కోట్ల మరియు అంతకంటే ఎక్కువ రూపాయల విలువైన పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య (పిపిపి) ప్రాజెక్టులతో సహా అన్ని మౌలిక సదుపాయముల ప్రాజెక్టుల కొరకు టెండర్లను ఆహ్వానించుటకు ముందుగా ఉన్నత న్యాయస్థానము యొక్క గౌరవ న్యాయమూర్తి లేదా ఉన్నత న్యాయస్థానములో గౌరవ న్యాయమూర్తిగా ఉండి ఉన్నట్టి వ్యక్తిచే న్యాయపరమైన ముందు-సమీక్షకు వీలుకల్పించవలెను.

(ii) న్యాయపరమైన ముందు-సమీక్ష కొరకు విచారణ నిబంధనలను పొందుపరచవలెను మరియు అట్టి ముందు-సమీక్షను నిర్వహించుటలో ఆయా సమయములందు వర్తింపజేయదగు మార్గదర్శకాలను, నియమములను కూడా నిర్దిష్టపరచవలెను.

4. (1) గౌరవ న్యాయమూర్తి కృత్యములను నిర్వర్తించుటకు అవసరమైన మేరకు తగు సిబ్బందిని ప్రభుత్వం సమకూర్చవలెను. గౌరవ న్యాయమూర్తి నియామకము యొక్క షరతులు మరియు నిబంధనలు ఆయా సమయములందు విహితపరచబడునట్లుగా ఉండవలెను. గౌరవ సభ్యులు మరియు సిబ్బందిని నియమించుటకు షరతులు.

(2) ప్రభుత్వము రూపొందించిన జాబితా ప్రకారం గౌరవ న్యాయమూర్తికి సంబంధిత నిపుణులను ఏర్పాటు చేయవలెను. మరియు అట్టి నిపుణుల గౌరవ వేతనము మరియు భత్యములు ఆయా సమయములందు విహితపరచబడునట్లుగా ఉండవలెను.

(3) గౌరవ న్యాయమూర్తి ప్రసిద్ధిగాంచిన వ్యక్తుల సహాయం కావలెనని కోరిన సందర్భంలో కేసువారి ప్రాతిపదికపై వారిని నియమించవచ్చును.

5. (1) ప్రభుత్వ ఏజెన్సీ లేదా స్థానిక ప్రాధికారి, 100 కోట్ల రూపాయలు మరియు అంతకు మించిన మౌలిక సదుపాయముల ప్రాజెక్టులకు సంబంధించి టెండరుకు సంబంధించిన పత్రములన్నింటిని గౌరవ న్యాయమూర్తి సమక్షములో ఉంచవలెను. న్యాయపరమైన ముందు-సమీక్ష కమిటీ కృత్యములు.

(2) గౌరవ న్యాయమూర్తి, పోటీ మరియు సమాన అవకాశాన్ని పొందటానికై పారదర్శకత లక్ష్యసాధనకు అత్యవసరమైన తగిన మార్పులను సూచించవచ్చును.

(3) 100 కోట్ల రూపాయలు మరియు అంతకు మించిన మౌలిక సదుపాయముల ప్రాజెక్టును గుర్తించు నిమిత్తం, అట్టి విధముగా అసలు పనినుండి లేదా విభజింపబడి లేదా ప్రత్యేకంగా టెండరు వేయబడిన ఏదేని భాగమును ముందు-సమీక్ష అవసరమయ్యే అట్టి మౌలిక సదుపాయముల ప్రాజెక్టులో అంతర్భాగంగా భావించబడవలెను.

## అధ్యాయము - 3

## సాంకేతికపరమైన లేదా ఇతర కమిటీలు

6. ప్రభుత్వము, గౌరవ న్యాయమూర్తికి సహాయపడుట కొరకు అవసరమైనట్లయితే, వినియమముల క్రింద నిబంధించబడునట్టి తన కృత్యములను నిర్వహించుటకై అట్టి సభ్యులను కలిగివున్న అట్టి కమిటీలు లేదా సాంకేతిక కమిటీలను ఆయా సమయములందు ఏర్పాటు చేయవచ్చును. సాంకేతికపరమైన లేదా ఇతర కమిటీలు.

## అధ్యాయము - 4

## సిఫారసులు

7. (1) న్యాయపరమైన ముందు-సమీక్ష కొరకు సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీ లేదా స్థానిక ప్రాధికారిచే పంపబడిన టెండరు సంబంధిత పత్రములను గౌరవ న్యాయమూర్తి ఒక వారం రోజులపాటు ప్రజల సమక్షంలో ఉంచి, వారి సలహాలను ఆహ్వానించవలెను. గౌరవ న్యాయమూర్తిచే సిఫారసులు.

(2) అట్టి ప్రకటన 8 దినములలోపుగా, టెండరు పత్రము(లు) ముందు సమీక్ష జరుగవలెను. ప్రభుత్వము/స్థానిక నికాయముతో తగిన చర్చను జరిపిన తరువాత మరియు తగిన పరీక్ష చేసిన తరువాత, గౌరవ న్యాయమూర్తి ఏవేని మార్పులు అవసరమని భావించినట్లయితే, అతను వాటిని సూచించవలెను. వాటికి ప్రభుత్వం బద్ధమై ఉంటుంది.

## అధ్యాయము - 5

## వివిధములు

ప్రభుత్వముచే నియంత్రణ.

8. సమర్థవంతమైన పరిపాలన మరియు ఈ చట్టమును కట్టుదిట్టముగా అమలు చేయుట కొరకు ప్రభుత్వముచే ఆయా సమయములందు అధిసూచించబడిన నియమములలో విహితపరచబడినట్లుగా ఈ చట్టము క్రింద అధికారములు మరియు కృత్యములను వినియోగించి న్యాయపరమైన ముందు-సమీక్ష చేయవలెను.

సద్భావముతో తీసుకున్న చర్యకు రక్షణ.

9. (1) ఈ చట్టము లేదా దాని క్రింద చేసిన ఏవేని నియమములు లేదా వినియమములు లేదా ఉత్తరువుల క్రింద సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేనికైనా సంబంధించి ప్రభుత్వము లేదా ప్రభుత్వ సిబ్బంది లేదా ప్రతినిధులపై ఎట్టి దావా, క్లెయిము లేదా ఇతర న్యాయ ప్రొసీడింగులు ఏవీ వేయకూడదు.

(2) ముందు-సమీక్ష మరియు అటుపిమ్మట జరిగే ప్రక్రియలకు ఆటంకము కలిగించే దూషణాత్మకమైన లేదా దుర్భావనతో కూడిన చర్యలతో వ్యవహరించుటకై తగిన కార్యవిధానమును లేదా పద్ధతిని రూపొందించు గౌరవ న్యాయమూర్తికి స్వేచ్ఛ ఉంటుంది.

పబ్లిక్ సేవకులుగా న్యాయపరమైన ముందు-సమీక్షకు చెందిన సభ్యులు మరియు సిబ్బంది.

10. న్యాయపరమైన ముందు-సమీక్షకు నియమించిన మరియు ఈ చట్టములోని ఉద్దేశములు మరియు ప్రయోజనాలను నెరవేర్చుటకు ఏర్పాటు చేసిన గౌరవ న్యాయమూర్తి, అధికారి, వ్యక్తి(లు) భారత శిక్షాస్మృతి, 1860లోని 21వ పరిచ్ఛేదమునందలి అర్థములో ఉన్న పబ్లిక్ సేవకులుగా భావించబడవలెను.

1860లో 45వ కేంద్ర చట్టము.

చిక్కులను తొలగించుటకు అధికారము.

11. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను లేక దాని క్రింద చేయబడిన నియమములు, వినియమములు, పథకములు లేక ఉత్తరువులను శాసనముచేయుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, రాష్ట్ర ప్రభుత్వము ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కాకుండ, ఆ చిక్కును తొలగించుటకు అవసరమని లేక ఉపయుక్తమని తమకు తోచునట్టి నిబంధనలను అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా చేయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఉత్తరువులన్నింటిని, వాటిని చేసిన వెంటనే రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను మరియు అవి, శాసనమండలి అదే సమావేశములోగాని, తదుపరి సమావేశములోగాని సవరణల లేదా రద్దు రూపేణా చేయునట్టి మార్పులకు లోబడి ఉండును.

అధికారముల ప్రత్యాయోజనము.

12. ప్రభుత్వము, ఈ చట్టము క్రింద తాము వినియోగించదగు అధికారములలో వేటినైనను అధిసూచన ద్వారా అందులో నిర్దిష్టపరచబడునట్టి నిబంధనలకు లోబడి ప్రభుత్వ అధికారికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

13. (1) ఏదేని రాష్ట్ర చట్టములో చేసిన ఏదేని నిబంధన ఈ కేంద్ర చట్టములో ఉన్నట్టి ఏదేని నిబంధనకు ప్రతికూలముగా యున్నచో, కేంద్ర చట్టములో ఉన్నట్టి నిబంధన చెల్లుబాటు కలిగియుండవలెను మరియు రాష్ట్ర చట్టములోని అట్టి నిబంధన ప్రతికూలముగా ఉన్నంత మేరకు చెల్లుబాటు కాదు.

చట్టము ఇతర రాష్ట్ర శాసనములను అధిగమించుట.

(2) ఈ చట్టములోని నిబంధనలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అమలులో ఉన్న ఇతర శాసనములకు అప్రతిష్ఠాకరముగా లేవు, ఐతే అట్టి శాసనములకు ప్రత్యామ్నాయముగా ఉన్నాయి. ఈ చట్టములోని ఏదేని నిబంధన ఏదేని రాష్ట్ర శాసనములలోని నిబంధనలకు ప్రతికూలముగా ఉన్నచో ఈ చట్టపు నిబంధన అమలులో ఉంటుంది.

(3) ఈ చట్టపు ప్రారంభపు తేదీ నుండి ప్రభుత్వము/స్థానిక ప్రాధికార సంస్థ న్యాయపరమైన ముందు-సమీక్ష కొరకు నిర్దిష్టపరచినట్లుగా టెండరు వేయబడిన పత్రములను పంపించవలెను. వారు ఆయా సమయములందు న్యాయపరమైన ముందు-సమీక్ష ప్రయోజనముల కొరకు అవసరమైన నిపుణుల జాబితాను కూడా తయారుచేసి సిద్ధముగా ఉంచవలెను.

(4) పత్రములను పబ్లిక్ అధికారపరిధిలో ఉంచుటలో ప్రభుత్వము/స్థానిక ప్రాధికార సంస్థ న్యాయపరమైన ముందు-సమీక్షకు సహాయపడవలెను మరియు చట్టములో పొందుపరచినట్లుగా సత్వరమైన మరియు పారదర్శకమైన పరిష్కారము కొరకు గౌరవ న్యాయమూర్తికి సహాయమును అందించవలెను.

(5) ప్రతియొక టెండరు కొరకైన యావత్తు కార్యము 15 దినములలోగా పూర్తి చేయబడలెను.

14. ఈ చట్టపు ఉద్దేశములను నెరవేర్చుటకు ఈ చట్టములోని నిబంధనకు సంగతముగా ఉన్న వినియమములను ప్రభుత్వము చేయవచ్చును.

వినియమములను చేయుటకు అధికారము.

15. (1) ప్రభుత్వము అధిసూచన ద్వారా అనుసూచిలోని ఏవేని నమోదులను మార్పు చేయవచ్చును, చేర్చవచ్చును లేదా రద్దు చేయవచ్చును.

అనుసూచికి సవరణ.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీ చేయబడినపుడు, ఈ లోపుగా అట్టి అధిసూచన రద్దు చేయబడిననే తప్ప, అధిసూచనలో నిర్దిష్టపరచిన అనుసూచిలోని మార్పు, చేర్పు లేదా రద్దుకు సందర్భాన్నిబట్టి అమలును ఇవ్వడానికై ప్రభుత్వము తరఫున ఒక బిల్లును వీలైనంత త్వరగా శాసనసభలో, అయితే ఎట్టి పరిస్థితిలోను అధిసూచనను జారీ చేసిన తేదీ తరువాత శాసనసభ తదుపరి సమావేశనములో ప్రవేశపెట్టవలెను, మరియు అట్టి బిల్లు మార్పులతో గాని లేక మార్పులు లేకుండా గాని, అయితే దాని క్రింద ఇంతకుముందు చేయబడిన దేని శాసనమాన్యతకు భంగము లేకుండా చట్టముగా మారినపుడు సదరు అధిసూచన అమలును కోల్పోతుంది.

అయితే, శాసనసభ సమావేశనములో ఉన్నపుడు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీ చేయబడినచో, అట్టి బిల్లును అట్టి సమావేశనములో ఉన్న శాసనసభలో ప్రవేశ పెట్టవలెను:

౦

అంతేకాకుండా, శాసనసభలో ప్రవేశపెట్టిన తేదీ నుండి ఆరు మాసములలోగా ఏ కారణముచేతనైనా బిల్లు పైన పేర్కొన్నట్లుగా చట్టము కానపుడు సదరు ఆరు మాసముల కాలావధి ముగిసినమీదట అట్టి అధిసూచన అమలును కోల్పోతుంది.

నియమములు చేయుటకు అధికారము.

16. (1) ఈ చట్టపు ప్రయోజనము లన్నింటినిగాని లేక వాటిలో వేటినైనను గాని నెరవేర్చుటకు ప్రభుత్వము, అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచించబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## అనుసూచి

**(2 (26) పరిచ్ఛేదమును చూడుము)**

## సెక్టారులు

### పిపిపి ప్రాజెక్టులతో సహా క్రింద పేర్కొన్న సెక్టారులు

1. రోడ్లు (రాష్ట్ర రహదారులు, మేజరు జిల్లా రోడ్లు ఇతర జిల్లా రోడ్లు మరియు గ్రామీణ రోడ్లు) వంతెనలు మరియు బైపాస్‌లు.
2. ఆరోగ్యము.
3. భూమిని తిరిగి తీసుకొనుట.
4. కాలువలు, ఆనకట్టలు, ట్యాంకులు రిజర్వాయర్లు
5. నీటిని సరఫరా చేయుట, శుభ్రపరచుట మరియు పంపిణీ చేయుట.
6. వ్యర్థ పదార్థముల యాజమాన్యము.
7. మురుగు, మురుగుపారుదల.
8. పబ్లిక్ మార్కెట్లు.
9. వర్తక ప్రదర్శన, సమ్మేళనం, వస్తు ప్రదర్శన మరియు సాంస్కృతిక కేంద్రములు.
10. పబ్లికు భవనములు.
11. దేశీయ జల రవాణా.
12. గ్యాస్ మరియు గ్యాస్ పనులు.
13. క్రీడలు మరియు విహారముల మౌలిక సదుపాయములు, పబ్లికు ఉద్యానవనములు మరియు పార్కులు.
14. రియల్ ఎస్టేట్.
15. ఇ-గవర్నెన్స్ ప్రాజెక్టులు, ఐటి మౌలిక సదుపాయములు.
16. ప్రైవేటురంగ కంపెనీలు, కంపెనీల కన్సోర్టియంతో ఉమ్మడి అభివృద్ధి ఒప్పందం మరియు జాయింట్ వెంచర్ ద్వారా పట్టణాభివృద్ధి.
17. "ఫైబర్‌గ్రిడ్, వై-ఫై సర్వీసులు మొదలగు ఏర్పాటుతో సహా టెలి కమ్యూనికేషన్ మరియు బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ సర్వీసులు.
18. పునరుత్పాదక (సౌర మరియు పవన) ఇంధన ప్రాజెక్టులతో సహా విద్యుత్ ఉత్పాదన, ప్రసారం మరియు పంపిణీ.
19. హై-వే ప్రాజెక్టులలో ఒక ఏకీకృత భాగంగా ఉన్నట్టి గృహ నిర్మాణం లేదా ఇతర కార్యకలాపాలతో సహా ఇతర హై-వే ప్రాజెక్టులు.
20. ట్రాన్స్‌పోర్ట్ టెర్మినస్ మరియు డిపోలు.
21. పట్టణ రవాణా ప్రాజెక్టులతో సహా రైల్వే వ్యవస్థ.
22. ఓడ రేవులు, అంతర్‌దేశీయ ఓడరేవులు.
23. లాజిస్టిక్ హబ్‌లు మరియు స్వేచ్ఛా వాణిజ్య ప్రదేశాలతో సహా పరిమితి లేకుండా వాటికి విమానాశ్రయాలు.
24. ఆకర్షణీయ నగర ప్రాజెక్టులతో సహా పట్టణాభివృద్ధి ప్రాజెక్టులు.
25. విద్యా సంస్థలు".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము, సర్వోన్నత లక్ష్యంగా పారదర్శకతతో వేగవంతమైన మౌలిక సదుపాయముల అభివృద్ధికి పాటుపడుతుంది. సమాన అవకాశము, వ్యయం మరియు నాణ్యతా స్పృహగల సూత్రాలను పాటించుతూ ఒక సమర్ధవంతమైన రీతిలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వము. ధృఢంగా నిశ్చయించింది. ఇది, ప్రజా ప్రయోజనములో ప్రభుత్వ వనరులను అనుకూలమైన విధంగా వినియోగించేటట్లు, వెనుకకు తిప్పివేసే టెండరింగు (రివర్స్ టెండరింగు) వంటి సమర్థవంతమైన క్రమబద్ధతలను ఉపయోగించేటట్లు చూస్తుంది.

2001వ సంవత్సరములో శాసనము చేయబడి మరియు ఆయా సమయాలలో సవరించబడిన ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలు కల్పించు చట్టము, 2001 (2001లో 36వ చట్టము), ప్రభుత్వ, ప్రైవేటు, భాగస్వామ్య ప్రాజెక్టులకు (పిపిపి) మాత్రమే పరిమితమైనది. ఆ ప్రకారంగా అనుసరించవలసిన ప్రక్రియలలో పారదర్శకతను తీసుకురావలసిన అవసరం ఉన్నది.

సదరు ఉద్దేశాలను నెరవేర్చడానికిగాను రాష్ట్ర ప్రభుత్వము, యావత్తు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు మరీ ముఖ్యంగా రూ.100 కోట్లకు మించిన ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఒక సమగ్రమైన శాసనమును తీసుకురావడానకి కట్టుబడి ఉంది. దీనిని ప్రారంభించడానికై, ఒక ఉన్నత న్యాయస్థానమునకు చెందిన గౌరవ న్యాయమూర్తి ముందు-సమీక్ష క్రింద వేగవంతం చేయబడిన మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు రూపొందుతున్న అవసరాలు మరియు ఆవశ్యకతలతో తగిన యంత్రాంగములను ఏర్పాటు చేయుట ద్వారా దీనిని ఆవశ్యకం చేయవచ్చును.

ఆ ప్రకారంగా, "న్యాయపరమైన ముందు-సమీక్ష"కు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయుట కొరకు ఒక శాసనమును తీసుకురావలెనని నిర్ణయించడం జరిగింది.

పై లక్ష్యాలను సాధించుటకు ఈ బిల్లు ఉద్దేశిస్తుంది.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణము గురించి వివరణ

బిల్లులోని ఖండములు 1(3), 2(16), 2(27), 3, 4, 5, 9, 10, 15 మరియు 16 వాటిలో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి నియమములు చేయడానికి లేక అధిసూచనలు జారీచేయడానికి మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చడానికి ప్రభుత్వమునకు ప్రాధికారమిస్తున్నాయి. అట్లు చేయబడిన అధిసూచనలన్నీ చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము కలవే. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షంలో ఉంచవలెను. అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉంటాయి.

కనుక, ప్రదత్త శాసననిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయాల కొరకు ఉద్దేశింపబడినవి.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి.

## ఆర్థిక వివరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము, సర్వోన్నత లక్ష్యంగా పారదర్శకతతో వేగవంతమైన మౌలిక సదుపాయముల అభివృద్ధికి పాటుపడుతుంది. సమాన అవకాశము, వ్యయం మరియు నాణ్యతా స్పృహగల సూత్రాలను పాటించుతూ ఒక సమర్థవంతమైన రీతిలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వము ధృఢంగా నిశ్చయించింది. ఇది, ప్రజా ప్రయోజనములో ప్రభుత్వ వనరులను అనుకూలమైన విధంగా వినియోగించేటట్లు, వెనుకకు తిప్పివేసే టెండరింగు (రివర్స్ టెండరింగు) వంటి సమర్థవంతమైన క్రమబద్ధతలను ఉపయోగించేటట్లు చూస్తుంది.

సదరు ఉద్దేశాలను నెరవేర్చడానికిగాను రాష్ట్ర ప్రభుత్వము, యావత్తు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు మరీ ముఖ్యంగా రూ.100 కోట్లకు మించిన ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఒక సమగ్రమైన శాసనమును తీసుకురావడానికి కట్టుబడి ఉంది. దీనిని ప్రారంభించడానికై, ఒక ఉన్నత న్యాయస్థానమునకు చెందిన గౌరవ న్యాయమూర్తి ముందు-సమీక్ష క్రింద వేగవంతం చేయబడిన మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు రూపొందుతున్న అవసరాలు మరియు ఆవశ్యకతలతో తగిన యంత్రాంగములను ఏర్పాటు చేయుట ద్వారా దీనిని ఆవశ్యకం చేయవచ్చును.

ప్రభుత్వము, గౌరవ న్యాయమూర్తి తన కార్యవిధులను నిర్వర్తించడానికి అవసరమైన సిబ్బందిని ఆయన కోరిన విధముగా సమకూర్చవచ్చును. అట్టి న్యాయపరమైన ముందు-సమీక్ష యొక్క సేవా నిబంధనలు మరియు షరతులు నియమములలో విహితపరచబడునట్లుగా ఉండవలెను.

ప్రభుత్వము, రూపొందించబడిన జాబితా ప్రకారము గౌరవ న్యాయమూర్తికి సంబంధిత నిపుణులను కూడా ఏర్పాటు చేయవచ్చును మరియు ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడిన గౌరవ వేతనము మరియు భత్యములను చెల్లించవలెను. గౌరవ న్యాయమూర్తి కోరినట్లైతే కేసువారీ ప్రాతిపదికపై అతనికి సహాయపడుటకు ప్రసిద్ధులైన వ్యక్తులను నియోగించవచ్చును.

న్యాయపరమైన ముందు-సమీక్ష కమిటీ ఏర్పాటు కారణముగా సంభావ్యమగు ఆవృత మరియు అనావృత వ్యయమును ఈ క్రింది విధముగా నిర్ధారించడమైనది.

అనావృత వ్యయము - రూ.5.00 కోట్లు

ఆవృత వ్యయము - రూ.3.00 కోట్లు

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల (న్యాయపరమైన ముందు-సమీక్ష ద్వారా పారదర్శకత) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఐ/సి).

----- x -----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.